నిరుపయోగంగా నీటి శుద్ధి కేంద్రాలు

- నిర్వహణ లేక మూతబడి..
- పట్టించుకోని అధికారులు
- మిషన్ భగీరథకు అనుసంధానిస్తే మేలు


గంభీరావుపేటలో నిరుపయోగంగా నీటి శుద్ధికేంద్రం

గంభీరావుపేట: ప్రజలకు మినరల్ వాటర్ అందించేందుకు గ్రామాల్లో ఏర్పాటు చేసిన తాగునీటి శుద్ధి కేంద్రాలు (మినరల్ వాటర్ ప్లాంట్లు) నిరుపయోగంగా మారాయి. నిర్వహణ లేక మూతపడి సామగ్రి తుప్పు పట్టిపోతోంది. మిషన్ భగీరథ పథకం రాక ముందు గ్రామాల్లో రూ.లక్షలు వెచ్చించి నీటి శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేశారు. గ్రామ పంచాయతీలు వీటిని నిర్వహించేవి. గ్రామాల్లో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించారు. మిషన్ భగీరథ పథకం వచ్చిన తర్వాత ప్లాంట్లు మూతపడ్డాయి. వాటిని పట్టించుకునే నాథుడే కరువయ్యారు.

వినియోగంలోకి తెస్తే మేలు

మిషన్ భగీరథ నీరు సరఫరా అవుతున్నా గ్రామాల్లో పైపులైన్ లీకేజీ సమస్యలు నెలకొన్నాయి. దీంతో ఆ నీటిని తాగడానికి ప్రజలు ఇష్టపడటం లేదు. ప్రైవేట్ వాటర్‌ప్లాంట్లను ఆశ్రయించి 20 లీటర్లకు రూ.10 వెచ్చించి మినరల్ వాటర్ కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వ ప్లాంట్లు మూతపడటంతో పల్లెల్లో ప్రైవేట్ వాటర్ ప్లాంట్లు కోకొల్లలుగా ఏర్పడ్డాయి. గతంలో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి కేంద్రాలను వినియోగంలోకి తీసుకొస్తే ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఇవి పనిచేస్తే 20 లీటర్ల మినరల్ వాటర్ రూ.5కే అందుతుంది. ఇది పేద ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుంది. మండలంలో చాలా గ్రామాల్లో నీటి శుద్ధి కేంద్రాలు పని చేయకుండా మూతపడి ఉన్నాయి. అధికారులు వీటిని మిషన్ భగీరథకు అనుసంధానం చేసి మినరల్ వాటర్ అందిస్తే ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందని పలువురు కోరుతున్నారు.

చర్యలు తీసుకోవాలి



మూతపడిన వాటర్ ప్లాంట్లను తిరిగి ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. ప్లాంట్ల ద్వా రా ప్రజలకు రక్షిత మంచినీరందే అవకాశం ఉంది. అధిక ధరలకు మినరల్ వాటర్ కొనుగోలు చేసుకోవాల్సి వస్తోంది. ప్లాంట్లను పునరుద్ధరిస్తే తక్కువ ధరకు మినరల్ వాటర్ లభిస్తుంది.

– పెద్దవేని వెంకటి యాదవ్, గంభీరావుపేట

పునరుద్ధరించాలి



మండలకేంద్రంలో రెండు నీటిశుద్ధి కేంద్రాలు ఉన్నాయి. తాగునీటి అవసరాలకు ఏర్పాటు చేసిన వాటిని పునరుద్ధరించాలి. నిర్వహణ లేక కేంద్రాలు మూతపడ్డాయి. సామగ్రి పూర్తిగా చెడిపోయింది. అ ధికా రులు పరిశీలించి గ్రామపంచాయతీల ద్వా రా మరమ్మతులు చేయించేలా చర్యలు తీసుకోవాలి.

– దోసల చంద్రం, గంభీరావుపేట

రహదారులపై ధాన్యం ఆరబోస్తే చర్యలు


మాట్లాడుతున్న సీఐ సదన్‌కుమార్

ముస్తాబాద్: రహదారులపై ధాన్యం ఆరబోసి ప్రమాదాలకు కారణమైన వారిపై చర్యలు తీసుకుంటామని సిరిసిల్ల రూరల్ సీఐ సదన్‌కుమార్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ మాట్లాడారు. రైతులు రహదారులపై ధాన్యం ఆరబోస్తున్నారని, దీంతో రోడ్డు ప్రమాదాలు జరిగి వాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. రైతులు తమ ధాన్యాన్ని పొలాలు, కల్లాల్లోనే ఆరబెట్టుకోవాలని సూచించారు. గ్రామాల్లో పంచాయితీల పేరుతో ఇబ్బందులకు గురిచేసే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎస్సై శేఖర్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ


వేములవాడ రూరల్ : సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న సీఐ శ్రీనివాస్


ముస్తాబాద్ : గాంధీ కూడలిలో ఏర్పాటు చేసిన కెమెరాలు

వేములవాడరూరల్: మండలం జయవరంలో నాలుగు సీసీ కెమెరాలను వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. సీఐ మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదపడతాయని తె లిపారు. కార్యక్రమంలో ఎస్సై మారుతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండలంలోని కొండాపూర్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్న పోలీస్ అధికారుల సూచనమేరకు ముంబైలో స్థిరపడ్డ కొండాపూర్ వాసి నాగెల్లి దేవానంద్ స్పందించారు. రూ.50వేల విరాళం సీసీ కెమెరాల ఏర్పాటు కోసం అందించారు. గాంధీ కూడలితోపాటు అంబేద్కర్ విగ్రహం వద్ద ఇతర ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. దేవానంద్ సీసీ కెమెరాలను ఏర్పాటుకు ముందుకురావడంపై సీఐ సదన్‌కుమార్, ఎస్సై శేఖర్‌రెడ్డి, గ్రామస్తులు అభినందించారు.

పశువుల తొట్టి స్థలాన్ని కాపాడాలి


ధర్నా చేస్తున్న నాయకులు

గంభీరావుపేట: మండలకేంద్రంలోని దోసలగూడెం కాలనీలో కొంతమంది పశువుల తొట్టిని కూల్చేశారని, ఆ స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని, మండల మాలమహానాడు నాయకులు డిమాండ్ చేశారు. పలుసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం తొట్టి స్థలంలో ధర్నా నిర్వహించారు. అధికారుల నిర్లక్ష్య వైఖరిపై నిరసన వ్యక్తం చేశారు. స్థలం కబ్జా కాకుండా చూడాలని, తొట్టిని మళ్లీ నిర్మించాలన్నారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం, మండల అధ్యక్షులు లక్కం బాబు, నాయకులు జీవన్, కార్తీక్, రాంచంద్రం, సంకీర్తన్, అజయ్, శ్రీపాత్ తదితరులు పాల్గొన్నారు.

‘అమ్మ ఆదర్శ’ పాఠశాలల్లో వసతులు కల్పించాలి


ముస్తాబాద్: మాట్లాడుతున్న తహసీల్దార్ సురేశ్


గంభీరావుపేట: అవగాహన కల్పిస్తున్న అధికారులు

ముస్తాబాద్: ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ అమ్మ ఆదర్శ పాఠశాలల్లో వసతులు కల్పించాలని తహసీల్దార్ సురేశ్, ఎంపీడీవో భాస్కర శర్మ అన్నారు. బుధవారం మండలపరిషత్‌లో అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. మండలంలోని 42 ప్రాథమిక పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ వ్యవస్థ, కిచెన్ షెడ్డు నిర్మాణం వంటి పనులను వెంటనే చేపట్టాలన్నారు. పాఠశాలల్లో మూత్రశాలలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పాఠశాలలకు ప్రహరీలను నిర్మించాలని, ఇందుకు అంచనాలను ఆర్అండ్‌బీ ఏఈ చూస్తారన్నారు. ఉపాధ్యాయులు పాఠశాలల్లో సమస్యలు గుర్తించి సమాచారం ఇవ్వాలన్నారు. ఎంపీవో శ్రీనివాస్, నోడల్ ఆఫీసర్స్ రాజి రెడ్డి, రాధాకిషన్ రావు, ఎంఈవో అసిస్టెంట్ శ్రీకాంత్‌రెడ్డి, రాజేందర్, హెచ్‌ఎంలు, ఎస్ఎంసీ బాధ్యులు, ప్రత్యేకాధికారులు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నూతనంగా ఎంపికైన అమ్మ ఆదర్శ కమిటీలకు మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాలల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ఆర్థిక లావాదేవీలకు బ్యాంకు ఖాతాలు తెరువడం వంటి అంశాలపై వివరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి బుద్ధనాయుడు, ఎంపీడీవో రాజేందర్, ఎంపీవో రాజశేఖర్, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీల అధ్యక్షులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండల కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో (ఎఫ్ఏసీ) జోగం రాజు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎంలు, పంచాయతీ కార్యదర్శులు, వీవోఏలతో కలిసి ‘అమ్మ ఆదర్శ పాఠశాల’ పథకంపై అవగాహన కల్పించారు. పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం కల్పించాలని, వ్యక్తిగత మరుగుదొడ్లు ఏర్పాటుచేయాలని, విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. ఎంఈవో దూస రఘుపతి, ఐకేపీ ఏపీఎం బత్తిని పర్శరాములు, ఈజీఎస్ జేఈ రాజనర్సయ్య, అమ్మ ఆదర్శ పథకం మండల నోడల్ అధికారి, గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మహిళా సంఘాల అధ్యక్షురాళ్లు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం

వీర్నపల్లి: మండలకేంద్రంలోని మోడల్ స్కూల్‌లో 2017–18లో చదివిన పదో తరగతి పూర్వ విద్యార్థులు సమ్మేళనం బుధవారం పాఠశాలలో జరిగింది. విద్యార్థులు అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకొని ఆనందంగా గడిపారు. ఒకరికొకరు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలకు రెండు సౌండ్ సిస్టమ్స్‌ను వితరణగా అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విశ్వనాథం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రి మాటలు శవ రాజకీయాలే..

- సిరిసిల్ల సమస్యపై సీఎంతో ప్రకటన చేయించాలి
- కేసీఆర్, కేటీఆర్ డిమాండ్‌తోనే ప్రభుత్వం కదిలింది
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య


మాట్లాడుతున్న తోట ఆగయ్య

సిరిసిల్లటౌన్: మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలు శవ రాజకీయాలు అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య విమర్శించారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో బుధవారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. సిరిసిల్ల వస్త్రపరిశ్రమను ఆదుకోవడానికి స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి, చేనేత, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావులతో ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల నేపథ్యంలో ఆదరా బాదరాగా వచ్చి మంత్రి పొన్నం ప్రెస్‌మీట్ పెట్టిపోవడం కాదన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్, వినోద్‌కుమార్‌లు సిరిసిల్ల పరిశ్రమకు, ఆర్డర్లు, పాతబకాయిలు చెల్లించాలని డిమాండ్ చేయడం.. దీనికి పోరాటానికి సిద్ధమవడంతోనే కాంగ్రెస్ సర్కారు చలించిందన్నారు. పొన్నం ప్రభాకర్ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయకుంటే నేతన్నల తరఫున తమ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. టీఎస్‌పీటీడీసీ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, పూర్ణచందర్, సురేశ్‌నాయక్ పాల్గొన్నారు.

క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషి

ఎల్లారెడ్డిపేట: క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సర్కిల్ పాస్టర్స్ ఫెలోషిప్ గౌరవాధ్యక్షుడు రత్నాకర్, అధ్యక్షుడు పాస్టర్ రాజేశ్ అన్నారు. మండలకేంద్రంలో బుధవారం నూతన కార్యవర్గంతో కరీంనగర్ పాస్టర్ తిమోతీ జయరాజ్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..క్రైస్తవుల సమస్యల పరిష్కారం కోసం నిర్విరామంగా పని చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నతానియల్, సెక్రటరీ హిజ్కియా, జాయింట్ సెక్రటరీ దేవానంద్, ట్రెజరర్ ఏసుదాస్, పాస్టర్లు అబ్రహం, క్రీస్తుదాస్, పాల్, సామ్యూల్, ఐజయ్య, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

కోనరావుపేట: గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సింగిల్‌విండో సీఈవో కేశవులు కోరారు. మండలంలోని కనగర్తిలో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి, మాజీ సర్పంచ్ బాపురెడ్డి, ఉపసర్పంచ్ దేవరాజు, రైతు నాయకులు బెంద్రం శ్రీనివాస్‌రెడ్డి, కాసర్ల మల్లారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ మంజూరు

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం చింతాల్‌ఠాణాకు చెందిన బడుగు సునీల్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చేరాడు. వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు తెలపగా నిమ్స్ ఆస్పత్రి వైద్య సిబ్బందితో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందించాలని సూచించారు. సునీల్ వైద్య ఖర్చులకు రూ. 2,50,000 ఎల్‌వోసీ మంజూరు అయింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు నాయకులు వంగ పర్శరాములు, దేవరాజు, గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఓ ఎన్నారై వేసవిలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మండలకేంద్రంలో బస్టాండ్ వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నారై రాధారపు సత్యం తల్లితండ్రులు లక్ష్మి–రాజయ్య జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జిల్లా లయన్స్ క్లబ్ క్యాబినెట్ సభ్యుడు ముత్యాల శ్రీనివాస్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. చలివేంద్రం ఏర్పాటుకు సహకరించిన ఎన్నారై సత్యంకు కృతజ్ఞతలు తెలిపారు. లయన్స్ క్లబ్ సభ్యులు రామచంద్రం, నంది కిషన్, రాధారపు శంకర్, సద్ది లక్ష్మారెడ్డి, బాల్‌రెడ్డి, అమరేందర్ రెడ్డి, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి ప్రతిష్ఠాపనోత్సవాలు

గంభీరావుపేట: మండలంలోని కోళ్లమద్ది భ క్తాంజనేయ ఆలయంలో శివపంచాయతన, న వగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఇందుకు భక్త బృందం అన్నిఏర్పాట్లు చేసింది. మూడురోజుల పా టు ఉత్సవాలు నిర్వహించనున్నారు. 11న విగ్రహాల ఊరేగింపు, గణపతి పూజ, పుణ్యావచనం, అఖండ దీపారాధన, మంటపారాధన, హో మం, 12న పుష్పాదివాసం, పూజా నీరాజనం, 13న విగ్రహ ప్రతిష్ఠ, హోమం, పూర్ణాహుతి త దితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆ లయ కమిటీ, భక్తబృందం సభ్యులు తెలిపారు.

తీవ్ర ఎండలతో చేపలు మృతి


చేపల చెరువును పరిశీలిస్తున్న ముదిరాజ్ నాయకులు

వేములవాడరూరల్: వేములవాడ మండలం మర్రిపల్లిలోని చెరువులో ఎండ తీవ్రతను తట్టుకోలేక సుమారు 5 క్వింటాళ్ల చేపలు చనిపోయాయి. చేపల మీదనే ఆధారపడి మత్స్యకారుల కుటుంబాలు జీవిస్తున్నాయని, మత్స్యశాఖ జిల్లా అధికారులు పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. జిల్లా కోర్ కమిటీ సభ్యులు రేగుల మల్లికార్జున్, చొక్కాల రాము చెరువును పరిశీలించారు.

చెరువులో పడి మనుబోతు..

వీర్నపల్లి: మండలంలోని రంగంపేట గ్రామ శివారులో ఉన్న జంపన్న చెరువులో పడి బుధవారం మనుబోతు మృతిచెందింది. స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా ఎఫ్ఎస్‌వో పద్మలత చేరుకొని పరిశీలించారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ లింగం, ఉపసర్పంచ్ నరహరి, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పుట్టల మల్లన్న జాతర


పాల్గొన్న నాగం కుమార్, తదితరులు

కోనరావుపేట: మండలంలోని నిమ్మపల్లి శివారులో పుట్టల మల్లన్న జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వట్టిమల్ల, బావుసాయిపేట, నిమ్మపల్లి గ్రామాల మధ్య ఉన్న మల్లన్న జాతర ఉత్సవాలు మంగళవారం ప్రారంభమై బుధవారం ము గిశాయి. చందుర్తి జెడ్పీటీసీ నాగం కుమార్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, మండలాధ్యక్షుడు బొర్ర రవీందర్, నాయకులు ప్రభాకర్, శ్రీనివాస్, అనిల్‌యాదవ్ తదితరులు స్వామివారికి ప్రత్యేకపూజలు చేశారు.

‘ఉపాధ్యాయులకు రాత్రివిధులు సరికాదు’

సిరిసిల్లటౌన్: ఉపాధ్యాయులకు వంతులవారీగా రాత్రి విధులు అప్పగించడం సరికాదని జిల్లా టీఎఫ్‌యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి మహేందర్ రావు, ఉపాధ్యక్షుడు రమేశ్, క్యాషియర్ రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. గురుకుల విద్యార్థుల ఆత్మహత్యల నేపథ్యంలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థుల సొసైటీ సెక్రటరీ నైట్‌డ్యూటీ ఉపాధ్యాయుల సంఖ్యను రెండునుంచి నాలుగుకు పెంచుతూ ఉత్తర్వులు జారీచేశారన్నారు. విద్యార్థుల ఆత్మహత్యలకు మానసిక ఒత్తిడినేనని, ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకుని చర్యలు చేపట్టాలని కోరారు.

మంత్రి కోమటిరెడ్డిని కలిసిన నేవూరి వెంకట్‌రెడ్డి

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మాజీ సర్పంచ్, సామాజిక కార్యకర్త నేవూరి వెంకట్‌రెడ్డి బుధవారం రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల బీఆర్ఎస్ పార్టీకి తన రా జీనామా చేశారు. జిల్లాలోని పలువురు మాజీ స ర్పంచ్‌లు, వివిధ పార్టీలకు చెందిన ప్రముఖ నాయకులతో కలిసి పెద్ద ఎత్తున సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు వెంకట్‌రెడ్డి ప్రకటించారు. ఈనేపథ్యంలో ఆయన మంత్రి కో మటిరెడ్డిని కలిసి తన చేరికపై చర్చించినట్లు తెలిసింది.

ప్రత్యేక పూజలు.. అన్నదానం

సిరిసిల్లటౌన్: పట్టణంలోని 34వ వార్డులో మైసమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణ ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కళచేతుల మీదుగా మహాన్నదానం నిర్వహించారు. కౌన్సిలర్ కీర్తన–సందీప్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మురళి పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్ల గొల్లపల్లికి చెందిన ఎన్నారై, కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ లాలా రంజాన్ సందర్భంగా గ్రామంలోని 20 నిరుపేద కుటుంబాలకు రంజాన్ కానుకగా నిత్యావసర వస్తువులను అందజేశారు. సౌదీలో ఉన్న లాలా ఇక్కడి మిత్రులు బెస్త నరేశ్, పెరియార్ రామస్వామి ద్వారా నిత్యావసర వస్తువులు అందజేసి ఉదారత చాటుకున్నారు. కరోనా సమయంలో ఎన్నో కుటుంబాలకు ఆయన నిత్యావసర వస్తువులు, నగదును అందించారు





జ్ఞాపకాల సంతకాలు

మూడేళ్ల డిగ్రీ విద్య కోసం కళాశాలలో చేరిన విద్యార్థులు విడిపోతున్న వేళ తమ అనుభవాలను పదిలం చేసుకున్నారు. సిరిసిల్లలోని మహతి డిగ్రీ కాలేజీలోని ఫైనలియర్ పూర్తి చేసుకున్న విద్యార్థినిలు బుధవారం సిగ్నేచర్ డే సెలబ్రేషన్స్ నిర్వహించుకున్నారు. ఈ మూడేళ్లలో తమ జ్ఞాపకాలు, మధురానుభూతులను పదిలం చేసుకున్నారు. ఒకే రకమైన డ్రెస్సులు ధరించి వాటిపై తమ స్నేహితులపై ఉన్న అభిప్రాయాలను కొటేషన్స్ రూపంలో రాసి సంతకాలు చేశారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, రాజన్నసిరిసిల్ల

15న మండల సమావేశం

గంభీరావుపేట: మండల సర్వసభ్య సమావేశం ఈనెల 15న ఎంపీపీ వంగ కరుణ అధ్యక్షతన నిర్వహించనున్న ట్లు ఎంపీడీవో అనుమల్ల రాజేందర్ తెలి పారు. మండల స్థాయి అధికారులు శాఖలవారీగా ప్రగతి నివేదికలతో సమావేశానికి హా జరుకావాలని వారు కోరారు.

క్లుప్తంగా

సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి


మంత్రి పొన్నంకు పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను బుధవారం కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కరికె శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు కరీంనగర్‌లో కలిశారు. మంత్రికి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం మండలంలోని పలు సమస్యలపై మంత్రికి వినతిపత్రం అందజేశారు. దళిత వాడలను అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ప్రస్తుతం వేసవిలో తాగునీటి సమస్య రాకుండా అధికారులను అప్రమత్తం చేయాలన్నారు. నాయకులు రమేశ్ ,శ్రీరాం, శ్రీనివాస్ ఉన్నారు.

‘ఆది’కి ఆహ్వానపత్రిక అందజేత


ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని నారాయణపూర్‌లో వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయం దత్తత ఆలయమైన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో నిర్వహించే స్వామివారి కల్యాణానికి హాజరుకావాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను నాయకులు ఆహ్వానించారు. వేములవాడలో బుధవారం ఆది శ్రీనివాస్‌తోపాటు శ్రీ రాజన్న ఆలయ అధికారులకు ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ చైర్మన్ సూర నర్సయ్య అందజేశారు. ఆయనవెంట మాజీసర్పంచ్ దొమ్మాటి నర్సయ్య, మోతే లక్ష్మారెడ్డి, నంది కిషన్, సద్ది లక్ష్మారెడ్డి తదితరులున్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

కోనరావుపేట: మండలంలోని మామిడిపల్లికి చెందిన ప్రధానోపాధ్యాయుడు కొడిమ్యాల శ్రీనివాస్ తల్లి రామవ్వ ఇటీవల మృతిచెందింది. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అంతకుముందు ఎల్లాల రమణారెడ్డి–మాధవి మనవరాలు నామకరణ కార్యక్రమానికి హాజరయ్యారు. మాజీ ఉపసర్పంచ్ ఎల్లాల రాంరెడ్డి, నాయకులు మల్లారెడ్డి, ప్రేమ్‌చంద్, లింగారెడ్డి, సాయిగౌడ్, పన్నాల రవీందర్ రెడ్డి, తక్కళ్ల రవీందర్‌రెడ్డి, గుమ్మడి అమృతరావు, తీపిరెడ్డి వేణు, మహేందర్‌రెడ్డి, రాజిరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ కిషన్‌రెడ్డి తదితరులున్నారు.

రుద్రంగి(వేములవాడ): ఇటీవల మండలకేంద్రంలో మృతిచెందిన దేశవేని చిన్న రాజం, కేసిరెడ్డి రాజవ్వ కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప రామర్శించారు. నాయకులు, తదితరులున్నారు.

టెట్‌కు ఉచిత శిక్షణ


మాట్లాడుతున్న డీఈవో రమేశ్‌కుమార్

సిరిసిల్లటౌన్: డీఎస్సీ, టెట్ పోటీపరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఆన్‌లైన్‌లో ఉచిత శిక్షణ తరగతులు అందిస్తున్నట్లు డీఈవో రమేశ్‌కుమార్ తెలిపారు. బుధవారం సిరిసిల్ల జిల్లా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పోటీపరీక్షల అభ్యర్థులకు అవగాహన సదస్సులో మాట్లాడారు. రూ.50వేల విలువైన విన్నర్స్ పబ్లికేషన్స్ పుస్తకాలు జిల్లా గ్రంథాలయంలో అందుబాటులో ఉన్నాయనిఇ, సద్వినియోగం చేసుకో వాలని కోరారు. విన్నర్స్ పబ్లికేషన్స్ అధినేత, అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ, వివిధ ఉపాధ్యాయసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

13 వరకు ఉత్సవాలు

ముస్తాబాద్: మండలంలోని పోతుగల్‌లో శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలో మూడురోజులపాటు జరిగే ఉత్సవాలను బుధవారం ప్రారంభించారు. ఈనెల 13 వరకు జరిగే ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. శ్రీ లక్ష్మీ వరసిద్ధి గణపతి సహిత నవగ్రహ యంత్ర ప్రతిష్ఠాపన ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.

భక్తిశ్రద్ధలతో వేడుకలు

ఎల్లారెడ్డిపేట: ఉగాదిని పురస్కరించుకొని మండలంలోని వెంకటాపూర్ శివారులో మంగళవారం ప్రారంభించి వేడుకలు బుధవారం కొనసాగాయి. పరమ పూజ్య మహా ప్రేమావతార స్వయంభూ ఆదిపరబ్రహ్మ జై మహావిభోశ్రీ ప్రవచనాలు వినిపించారు. ఈ వేడుకల్లో 2 వేలకు పైగా భక్తులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

గంభీరావుపేట: మండలంలోని ముచ్చర్లలో బుధవారం రాత్రి పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ‘మీ కోసం’ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు పోలీసుల ద్వారా అందే సేవలపై అవగాహన కల్పించారు. చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. పౌరుల విధులు, బాధ్యతల గురించి ఎస్సై రామ్మోహన్ వివరించారు.